

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 350 పేజీలు: 08+4 వెల: 6.50







## లోకేష్ నేతృత్వంలో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ గారికి కోటి సభ్యత్వాలతో ఘననివాళి

తెలుగునేలపై ఆత్మగౌరవ నినాదం మారుమోగించిన తెలుగు పౌరుషం స్వర్గీయ ఎన్టీఆర్ గారు.
అటువంటి ఎన్టీఆర్ గారు స్థాపించిన పార్టీ తెలుగుదేశం. చరిత్ర సృష్టించడం, రికార్డులు తిరగరాయడం
స్వర్గీయ ఎన్టీఆర్ గారితోనే అలవాటు చేసుకున్న తెలుగుదేశం... నేడు మరో రికార్డును సృష్టించింది.
1 కోటి పైచిలుకు సభ్యత్వాల నమోదుతో సరికొత్త చరిత్రను ఆవిష్కరించింది. యువసారధి నారా లోకేష్ నేతృత్వంలో
టీడీపీ కార్యకర్తలు, నేతలు కలిసి ఎన్టీఆర్ గారికి అందించిన ఘననివాళి ఇది.

### సభ్యత్వ నమోదులో టీడీపీ సాధించిన రికార్డులు

| | | |
|---|---|---|
| మొత్తం సభ్యత్వాలు 1,00,00,000+ (10.05 మిలియన్లు) | 11 నియోజకవర్గాల్లో లక్ష మార్క్‌ను దాటి సభ్యత్వాలు నమోదయ్యాయి | 105 నియోజకవర్గాల్లో 50 వేల మార్క్‌ను దాటి సభ్యత్వాలు నమోదయ్యాయి |

కార్యకర్తల ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచిన నారా లోకేష్



**B.C. Janardhan Reddy**
Minister of Roads & Buildings
of Andhra Pradesh

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు... సినీ, రాజకీయ రంగాలలో అద్వితీయ చరిత్రను సొంతం చేసుకున్న చరితార్థుడు, సంక్షేమ యుగానికి ఆద్యుడు...
తెలుగుజాతికి ఆరాధ్యుడు కీ.శే. నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా... ఆ మహనీయుని స్మృతికి నివాళులు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 350 పేజీలు: 08+4 వెల: 6.50

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు 14యేళ్ల జైలు శిక్ష 5లో

ఇవి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్: పిఎం మోడీ

# పేదలకు భూపంపిణీ చర్యలు

గ్రామాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం

వచ్చే ఆర్థికసంవత్సరం నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం తక్షణమే ఆరంభం

అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కుకు కేంద్రం నిధులివ్వడంపై సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు

నిషేధిత భూములపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు



శుక్రవారం కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్, మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ.జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాం తాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారు. శుక్రవారం ఏపీ సచివాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, పోల వరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణ పనులు, పేద లకు భూమి పంపిణీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. 2024-25 ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం అవసరమైన రూ.700కోట్ల నిధుల్ని ఎన్సీడీసీ నుంచి తీసుకునేందుకు పౌరసరఫ రాల కార్పొరేషన్ కు బదిలీ చేసేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. ఏపీ ఫెర్రో అల్లాయిస్ ఉత్పత్తిదారుల విద్యుత్ సుంకంలో గతంలో ఇచ్చిన తగ్గింపుల్ని మరో ఆరునెలలు పొడిగించాలని నిర్ణయించారు. 62 నియో జకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మెరుగ్గా ఈపథకం అమలు చేయాలని నిర్ణయించింది. తోటపల్లి బ్యారేజ్ మీద హైడ్రో విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు.

తల్లికి వందనం పథకం అమలు విషయంపై లోతైన చర్చ జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం డబ్బులు వేసిన వెంటనే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నదాత సుఖీభవ వేయాలని నిర్ణయించారు. ఇక పోలవరం డయాఫ్రామ్ వాల్‌ను వెంటనే ప్రారంభించామని నిర్ణయించారు. రాధాజాని అమరావతి పనులు కూడా వెంటనే ప్రారంభమ వుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేబినెట్ భేటీలో చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశిం చారు.ఫ్రీ హోల్డ్ లాండ్స్‌పై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ. 12 లక్షల ఎకరాలు విడుదలపై చర్చించారు.ఇన్‌చార్జి మంత్రులను జిల్లాల వారీగా మీటింగ్ పెట్టి, సమీక్ష చేసి, వచ్చే కేబినెట్ సమావేశానికి నివేదికలు తీసు కురావాలని నిర్ణయిం చారు.జీఎస్‌డి వృద్ధి సాధించేందుకు >>2



## 31 నుంచి పార్లమెంటు

ఫిబ్రవరి 1నే సాధారణ బడ్జెట్

ఎనిమిదోసారి పద్దులు సమర్పించనున్న సీతారామన్

ఫిబ్రవరి 13 దాకా సమావేశాలు 2లో

మలివిడత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 దాకా..

# విశాఖ ఉక్కుకు కొత్త ఊపిరి

రూ.11,440 కోట్ల ప్యాకేజిని ప్రకటించిన కేంద్రం

ప్రైవేటుపరం కాదని హామీ

ఇది చరిత్రాత్మక నిర్ణయం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సిద్ధమైన కేంద్రం రూ.11 వేల 440ల తో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌కు తిరిగి పూర్వవైభవం వస్తుందనే అభిప్రాయం వ్యక్తమగుతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారీ కూడా ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కుశాఖ మంత్రి కుమార స్వామితో సమావేశమై స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఇటీవల ప్రధాన మంత్రిని కలిసినప్పుడు కూడా విశాఖ ఉక్కు పరిశ్రమకు అవసరమైన ఆర్థిక సహాయం కావాలని చంద్రబాబు కోరారు. దీనిపై విభిన్నకోణాల్లో చర్చలు జరిపిన తర్వాత కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీని ఆమోదించింది. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాం 202324లో రూ. 4548.86 కోట్లు, అలాగే 202223లో రూ.2858.74 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలో వర్కింగ్ క్యాపి టల్ కోసం చేసిన అప్పులు పెరగడంతో ఈ పరిశ్రమకు నష్టాలు వెంటాడాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్‌పైన ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడం, సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్రక టనతో ముందడుగు పడినట్లైంది.

**చరిత్రాత్మక నిర్ణయం - చంద్రబాబు:** స్టీల్ ప్లాంటుకు కేంద్ర ప్యాకేజీ చరిత్రాత్మకనిర్ణయమని సీఎం చంద్రబాబు అన్నారు.ఇదిఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయమని చంద్ర బాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్ర ప్యాకేజీపై ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిర్మలాసీతారామన్,కుమారస్వామికి సైతం ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.ఈ రోజు ఉక్కుతో చెక్కిన ఒక చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుందంటూ సీఎం చంద్రబాబుట్వీట్ చేశారు. విశాఖస్టీల్ ప్లాంట్‌కు రూ.11440 కోట్ల సాయంపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన చేస్తున్న వీడియోనూ ఈ ట్వీట్‌కు జత చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కేంద్రం యొక్క స్థిరమైన ప్రయత్నాలకుప్రతిస్పం దనగా వైజాగ్ స్లీట్‌ప్లాంట్‌కు రూ. 11140కోట్లు కేటా యించారని చంద్రబాబుసంతోషం వ్యక్తం చేశారు.

**కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు హర్షం:** విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రత్యేక ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ నష్టాలను అధిగమిం చేందుకు కేంద్ర ప్రత్యేకప్యాకేజీ ఉపయుక్తమవు తుందని రామ్మోహన్ తెలిపారు. ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాటకు ప్యాకేజీ దోహదం పడుతుందని వెల్ల డించారు.ఏపీ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని కేంద్రమంత్రి పేర్కొన్నారు.



## నేడు రాష్ట్రానికి అమిత్‌షా

సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌తో కీలక సమావేశం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల18 సాయం త్రానికి ఏపీ వస్తున్నారు.రెండురోజుల పాటు ఆయన విజయవాడ పరిసరాలల్లో పర్యటిస్తారు. ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయనే నేపథ్యంలో అమిత్‌షా పర్యటనకు ప్రాధాన్యత పెరిగింది. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తయింది. పాలనా పరంగా రాజకీయం గా ఏడు నెలల పనితీరు పైన సమీక్ష మొదలు అయింది. ఇదే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అమరావతికి వస్తున్నారు. సీఎం చంద్ర బాబు నివాసంలో డిన్నర్‌కు హాజరు కానున్నారు. పవన్‌తో పాటుగా కూటమి ముఖ్యనేతలతో అమిత్ షా ప్రత్యేకంగా సమావేశంకానున్నారు. ఈ సమా వేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉం దని తెలుస్తోంది. ఈ మేరకు అధికారి కంగా షెడ్యూల్ ఖరారైంది. ఢిల్లీ నుంచి >>2

# తమాషాలు చేస్తే ఇబ్బందులే..

మంత్రివర్గ సహచరులను హెచ్చరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** తమాషాలు చేయకండి. ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోండి,ఏం కాదనే ధీమాతో వ్యవహ రించారో ఇబ్బంది పడతారని చంద్రబాబు టీడీపీకి చెందిన తన మంత్రి వర్గ సహచరులకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం.విధి నిర్వహణ విషయంలో సీఎం చంద్రబాబు ఎంత కచ్చితంగా ఉంటానో నన్ను 40ఏళ్ళగా అనుసరించి ఉన్న మీకు నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వ్యుహాత్మాక తప్పిదాలతో అధికారం కొల్పోయాం,.మళ్ళీ ప్రజా మద్దతుతో గెలిచాం.విజయం సాధించగానే అంతా మన సన్నుల్లో ఉం డాలను కోవడం సరిరాదు. మారండండి తాజాగా, అలసత్వం ప్రద ర్శించిన పలువురు మంత్రులు, ఎంపీలపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు కావాల్సింది ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు..నాకు కావాల్సింది ఫలితాలు అని వారితో నిర్మొహమాటంగా చెప్పారు. ముఖ్యంగా, సోషల్ మీడియా వినియోగంలో విఫలమయ్యారంటూ చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో, పార్టీ సమా వేశానికి ఎంపీలు రాకపోవడం ఏంటని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును ప్రశ్నించారు.పార్టీ సమావేశం కంటే ఇతర పనులే ముఖ్యమా? అని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రుల సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి సమస్యలను ఇన్చార్జి మంత్రులకు చెప్పి పరి ష్కరించాలని,ఎమ్మెల్యే తప్పు చేస్తే ఇన్చార్జి మంత్రిదే బాధ్యత >>2

# కేసులు పెండింగ్ పెట్టకండి

విజిలెన్స్ కేసులపై 3 వారాల్లో నివేదిక ఇవ్వాలి: డి.సిఎం పవన్



**విజయవాడ, జనవరి17, ప్రభాత వార్తప్రతి నిధి:** ఉద్యోగుల పనితీరు మీద సున్ని తమైన విజిలెన్స్ ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యా నించారు. వారు అప్రమత్తంగా, అత్యుత్త మంగా పని చేయడానికి ఇది ఉప యోగ పడుతుందన్నారు. ఉద్యోగుల నిజాయతీ, పనితీరు, నిబద్ధతకు అది ఓ సూక్ష్మదర్శ నిలా పని చేస్తుందన్నారు. అయితే ఉద్యో గులపై నమోదు అవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖా పరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు ఏళ్ల పాటు పెండింగ్ లో ఉండిపోవడం ఉద్యోగుల పని తీరుపై ప్రభావం చూపిస్తుంద్ది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.శుక్రవారం ఆయన తన పరిధిలోని మంత్రిత్వశాఖాధి కారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన క్రమశిక్షణ చర్యలు, శాఖపరమైన విచారణలకు సంబంధించినవి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అంశంపై ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించారు. పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్. డబ్ల్యూ.ఎస్., అటవీ, పర్యావరణ శాఖల్లో ఉన్న విజిలెన్స్, ఏసీబీ, శాఖా పరమైన కేసుల వివరాలు, అవి ఎంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి, అందుకుగల కారణా >>2




గంగా సాగరం వద్ద ఘోర ప్రమాదం

# ప్రైవేటు బస్సును ఢీకొన్న టిప్పర్

## నలుగురు మృతి

15 మందికి తీవ్రగాయాలు


**చిత్తూరు, జనవరి 17 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో గుడిపాల మండలం గంగాసాగరం వద్ద గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుండి ప్రయాణీకులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సును జాతీయ రహదారి పనులు నిర్వహిస్తున్న ఓ ట్రిప్పర్ మట్టి లోడ్డుతో వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే నలుగురు మృతి చెందగా, 15 మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన వారిలో తిరుపతికి చెందిన ఇద్దరు వుండగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు వున్నారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయా ణిస్తున్న తిరుపతి సప్తగిరి నగర్‌కు చెందిన ఎం.పొంచాద్రి(33), తిరు పతి ఎన్జీఓ కాలనీకి చెందిన కె.శ్రీధర్(21), తమిళనాడు రాష్ట్రం కన్యా కుమారి జిల్లా తొవలా తాలుకాకు చెందిన జీవ(40), >>2



18-1Pg5.qxd:18-1Pg5.qxd 01/01/01 6:50 AM Page 1



# గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం




## మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు

### ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీలు కురిపిస్తున్న తాయిలాలు లెక్కకుమించి ఉన్నాయి. ఫిబ్రవరి ఐదో తేదీ జరిగే పోలింగ్ కోసం బిజెపి తన మేనిఫెస్టోను విడుదల చేసింది. మహిళలే లక్ష్యంగా ఈసారి అన్ని పార్టీలు మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నాయి. ఇపుడు బిజెపి కూడా అదే బాటులోకి వెళ్లింది. గర్భిణీలకు ఒక్కసారి రూ.21 వేల రూపాయలు ఆర్థికసాయం అందుతుందని, ఆరు పౌష్టికాహార కిట్లు కూడా గర్భిణీలకు అందిస్తామని హామీలు ఇచ్చింది. అలాగే మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు చొప్పున అందచేస్తామని ప్రకటించింది. మహిళా సమృద్ధియోజన కింద మహిలలకు నెలకు రూ.2500 ఇస్తామని బిజెపి ప్రకటించింది. నెలకు మహిళలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్న ఆప్ విఫలం అయిందని బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా విమర్శించారు. పంజాబ్‌లోకానీ ఢిల్లీలో కానీ ఆప్ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేకపోయాయ యన్నారు. ప్రభుత్వం ఎల్పీజీ సిలిండర్లకు ఐదు వందల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని బిజెపి అధ్యక్షుడు ప్రకటించారు. దీపావళి, హోలికి రెండుసిలిండర్లు అదనంగా ఇస్తామని ప్రకటించారు. బిజెపి అదికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యపథకం ప్రకటిస్తామని మొదటి కేబినెట్‌సమావేశంలోనే ఆమోదిస్తామని అన్నారు. ఆప్ ప్రభుత్వం కేంద్ర స్కీంను మొదటినుంచి వ్యతిరేకిస్తూ వచ్చిందని, ఇపుడు బజిఎపి అధికారంలోకి రాగానే ఆస్కీం అమలుకు తెస్తామన్నారు. అయితే ఆప్‌సర్కారు మాత్రం ఆయుష్మాన్‌కంటే మంచి పథకాలు మేం అమలుచేస్తున్నామని కేంద్రపథకాన్ని తిరస్కరించింది. అలాగే బిజెపి ఇపుడు తన మేనిఫెస్టోలో అదనపు హెల్త్‌కవర్ సీనియర్ సిటిజన్లకు ఐదు లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా హెల్త్‌కవరేజి పదిలక్షలకు పెరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు పింఛన్ రెండువేల నుంచి 2500 వరకూ ఇస్తామని, 60 నుంచి 70 ఏళ్లవారికి ఈపథకం అమలుచేస్తామని, 70 ఏళ్లకుపైబడిన వారికి మూడువేలు ఇస్తామని, దివ్యాంగులు, వితంతువులకు సాయం కూడా మూడువేలకు పెంచినట్లు తెలిపారు. అటల్ కేంటీన్లను ఏర్పాటు చేస్తామని, ప్రతి మురికివాడలో కూడా కేవలం ఐదురూపాయలకే పూర్తి భోజనం అందేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యమంత్రి కూడా అయిన జెపి నడ్డా ఆప్ మొహల్లా క్లినిక్‌లను విమర్శించారు. అవినీతికి కేంద్రాలుగా మారాయని, రూ.300 కోట్లమేర అవినీతి జరిగిందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే అన్ని ఆరోపణలను దర్యాప్తు చేస్తామని, ఎవరి ప్రమేయం ఉన్నా వారిని జైళ్లకు పంపించక తప్పదని అన్నారు.



# పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్‌కు 14 యేళ్ల జైలు శిక్ష

## ఆయన భార్య బుష్రా బీబీకి కూడా ఏడేళ్ల జైలు, జరిమానా

**ఇస్లామాబాద్, జనవరి 17:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన సతీమణి బుష్రా బీబీ దోషులుగా తేలారు. ఆయనకు 14 యేళ్ల జైలుశిక్ష పడగా, ఆమెకు ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అడియాలా జైలులో కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయమూర్తి తుదితీర్పు చదివి వినిపించారు. ఇమ్రాన్, బుష్రాలకు 10 లక్షలు, 5 లక్షల పాకిస్థానీ రుపాయల జరిమానా విధించారు.

ఇమ్రాన్ దంపతులతోపాటు మరో ఆరుగురిపైనా నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో (ఎన్‌ఎబి) 2023లో ఈ కేసు నమోదు చేసింది. లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ పాక్‌కు పంపగా ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ. దీన్ని అల్‌ఖాదిర్ ట్రస్టు కేసుగా వ్యవహరిస్తున్నారు. ఇమ్రాన్ ప్రధానిగా ఉన్నప్పుడు బ్రిటన్ నుంచి అందిన ఆ 19కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమచేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్ హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదులో నుంచి కట్టడానికి అనుమతించారని అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతుల ట్రస్టు నెలకొల్పదలచిన అల్‌ఖాదిర్ విశ్వ విద్యాలయానికి హుసేన్ 57ఎకరాలను బహు మానంగా ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆగస్టు 2023 నుంచి ఇమ్రాన్‌ఖాన్ జైలు జీవితం గడుపుతున్నారు. ఆయనపై సుమారు 200కుపైగా కేసులు నమోదయ్యాయి. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని, తనను అధికారానికి దూరంగా ఉంచేందుకు చేస్తోన్న కుట్ర అని మాజీ ప్రధాని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల తనపై ఉన్న జైలు శిక్ష సస్పెండ్ కావడంతో బుష్రాబీబీ ప్రస్తుతం బయటే ఉన్నారు.అయితే తాజా తీర్పు సందర్భంగా ఆమెకోర్టుకు వచ్చినట్లు తెలుస్తోంది.

# ఇవి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్

## భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 17:** దేశంలో విద్యుత్‌మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్‌టాటా, ఒసాము సుజుకీ వంటివారు భారత్ ఆటోరంగం వృద్ధికి ఎంతో సహకారం అందించారని ప్రధానిమోడీ అన్నారు. మధ్యతరగతి ప్రజల కలలను సాకారంచేసేందుకు వీరి కృషి ఎంతో అమూల్యమైనదని అన్నారు. మొబిలిటి రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలనుకుంటున్న ప్రతి ఇన్వెస్టరుకు భారత్ అత్యుత్తమ పెట్టుబడుల హబ్‌గా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. భారత్‌మ ఒబిలిటీ ఎక్స్‌పో 2025ను ప్రారంభించి అనంతరం మాట్లాడిన మోడీ గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారత్ దృష్టిసారిస్తోందన్నారు. మేకిన్ ఇండియా కార్యాచరణ మన దేశంలో ఆటోపరిశ్రమ అభివృద్ధికి కీలకంగా నిలిచిందని అన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి విద్యుత్ వాహనాల అమ్మకాలు ఎనిమిదిరెట్లుపెరుగుతాయని అన్నారు. ఐదేళ్లక్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8వేలకోట్లకుపైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని అన్నారు. దీనితో 16 లక్షలకుపైగా విద్యుత్ బస్సులు ఏర్పాటుచేసామన్నారు. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారత దేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలుచేయడానికి ఆసక్తి చూపించకపోయేవారని ప్రధాని అన్నారు. ప్రస్తుతం ఆపరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి సుమారు 2.5 కోట్ల కార్లు అమ్ముతున్నారని గుర్తుచేసారు. పెరుగుతున్న మధ్యతరగతి వేగ వంతమైన పట్టణీకరణ సరసమైన వాహనాలు భారత దేశంలో ఆటోరంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని అన్నారు. సుమారు 25 కోట్లమందిప్రజలు పేదరికం నునంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధానిమోడీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసామన్నారు. న్యూఢిల్లీలోని భారత్‌మండప్‌లో ప్రారంబం అయిన భారత్‌మొబిలిటి ఎక్స్‌పో 22 వరకూ జరుగుతుంది. యశోభూమి, గ్రేటం నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు,



# క్రిప్టో కరెన్సీకి జాతీయస్థాయి ప్రాధాన్యం

## డొనాల్డ్ ట్రంప్ యోచన!

**వాషింగ్టన్, జనవరి 17:** అమెరికా తదుపరి అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించడంతో క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ జోరుమీదుంది. క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా ట్రంప్ సర్కారు నిర్ణయాలు ఉండొచ్చన్న అంచనాలతో దీని విలువ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఈ క్రమంలో అమెరికా జాతీయ ప్రాధాన్యత అంశంగా క్రిప్టో కరెన్సీని మార్చే దిశగా ట్రంప్ ఉత్తర్వులు ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్రిప్టోపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. అలాగే క్రిప్టో రంగానికి సంబంధించిన విధివిధానాల నిమిత్తం క్రిప్టో కరెన్సీ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి, రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు క్రిప్టో పరిశ్రమ నుంచి భారీ మద్దతు లభించింది. ఆయన పదవీస్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఆ సంస్థల నుంచి నిధులు అందాయి. అలాగే కొత్త ప్రభుత్వంతో సంబంధాలను చాటుకునేలా వాషింగ్టన్‌లో 'ఇనాగరల్ క్రిప్టోబాల్' పేరిట శుక్రవారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి.

ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో క్రిప్టో రంగం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. అయితే ట్రంప్ తీసుకువస్తారని భావిస్తోన్న ఉత్తర్వుల్లో అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు డిజిటల్ ఆస్తులకు సంబంధించిన తన విధానాలను సమీక్షించుకునేలా ఆదేశాలు ఉండొచ్చని ఆ కథనం పేర్కొంది.

అలాగే ఆ సంస్థలపై కొన సాగుతోన్న వ్యాజ్యాలను నిలిపివేయడంపైనా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ చర్యలు గనక అమలైతే ట్రంప్ హయాంలో క్రిప్టో రంగం దూసుకెళ్లనుందని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే ట్రంప్ సన్నిహితుడు, ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ క్రిప్టో కరెన్సీకి మస్క్ మద్దతు ఇస్తుంటారన్న సంగతి తెలిసిందే.



# మెట్రోలో విద్యార్థులకు 50% రాయితీ

## ఉచితంగా బస్సు ప్రయాణం

### ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ కొత్త హామీలు

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీలో మూడోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందరు స్కూలు,కళాశాల పిల్లలకు ఉచితబస్సు ప్రయాణం అందిస్తామని ఆప్ నేత మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఎన్నికల గడువు సమీపించేకొద్దీ రాజకీయ పార్టీలు తమతమ హామీలను పెంచుకుంటూ పోతున్నాయి. మెట్రో రైళ్లలో విద్యార్థులకు 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. ఢిల్లీప్రభుత్వంలో కేంద్రం ఇందుకు సంబంధించి సహకరిస్తే అందుకయ్యే వ్యయం 50శాతం భరిస్తామని వెల్లడించారు. ఈప్రకటనకు ముందే కేజ్రీవాల ప్రధానిమోడీకి లేఖరాసి 50శాతం రాయితీ కల్పించాలని కోరారు. దేశ రాజధానిలో ప్రధాన రవాణా మార్గం విద్యార్థులకు మెట్రోరైల్ అని ఆదిశగా కేంద్రం ముందుకురావాలని కోరారు. ఆర్థికభారం కాకుండా ఉండేందుకు ఆర్థిక వ్యయంకారణంగా వారి చదువులు నిలిచిపోకుండా ఉండేందుకు కేంద్రం మెట్రోరైళ్లలో 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. దేశాభివృద్ధికి విద్యకూడా కీలకమేనని, ఎంతో మంది అట్టడుగు వర్గాలపిల్లలు చదువుకోలేక పోతున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఇప్పటికే డజనుకుపైగా సంక్షేమ హామీలను ఢిల్లీప్రజల కోసం గుప్పించారు. ఢిల్లీలో ఎక్కువ మంది విద్యార్థులే ఉంటారని, మొదటిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థులను పరిగణనలోనికి తీసుకుని వారికి రాయితీ కల్పించాలనికోరారు. ఢిల్లీకి జీవనాడి మెట్రోరైల్ అని అన్నారు. ఇందుకోసం ఫిఫ్టీ ఫిఫ్టీ చొప్పున కేంద్ర రాష్ట్రాలుభరించాలని సూచించారు. ఢిల్లీప్రభుత్వం అందుకు సిదమేనని అన్నారు. ఈ రాయితీని కేంద్రరాష్ట్రాలు చెరిసగం పంచుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యాచరణ కేవలం ప్రజాసంక్షేమం దృష్టిలో ఉంచుకుని మాత్రమేనని, రాజకీయకోణంలో కాదని ఆయన అన్నారు. ప్రధాని ఈ సూచనకు అంగీకరిస్తారన్న నమ్మకం ఉందని, యువత, విద్యార్థులపట్ల ప్రధానికి కూడా ఆపేక్ష ఉందన్నారు. ఎన్నికల తర్వాత మేం విద్యార్థులకు ఉచిత బస్ ప్రయాణం ఆమోదిస్తామని, మెట్రో విద్యార్థులకు 50శాతం రాయితీని ఇస్తామన్నారు.

మేం విద్యార్థులకు 50శాతం రాయితీ కోరుతున్నామని, బిజెపి ఈ అంశాన్ని తన మేనిఫెస్టోలో ఉంచాలని బిజెపి అంగీ రించక పోతే మొదటిసారి ఓటు హక్కు పొందిన విద్యార్థులు వారికి ఎందుకు ఓటువేయాలని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# నాసిరకం రోడ్లు నిర్మిస్తే జైళ్లకే..

## కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ



**న్యూఢిల్లీ, జనవరి 17:** నాసిరకం రోడ్డు నిర్మాణాలను నాన్‌బెయిలబుల్ నేరంగా పరిగణించాలని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ పేర్కొన్నారు. ఇంజనీర్లను రోడ్డుప్రమాదాలకు బాధ్యులను చేసి జైలుకు పంపించాలని రవాణామంత్రి అభిప్రాయం వ్యక్తంచేసారు. సిఐఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల్లో భారత్‌ప్రపంచంలోనే ఫస్ట్‌లో ఉందని రోడ్డుప్రమాద మరణాలను 2030 కల్లా సగానికి తగ్గించాలని తాము లక్ష్యంగా నిర్దేశించామన్నారు. 2023లో దేశంలో ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే 1.72 లక్షలమంది చనిపోయారన్నారు. వీరిలో 1.14 లక్షలమంది 18 నుంచి 45 ఏళ్లవయసువారు కాగా చిన్నారులు పదివేలమంది ఉన్నారన్నారు. హెల్మెట్‌ధరించని కారణంగా 55 వేలమంది చనిపోగా సీటు బెల్టుపెట్టుకోకపోవడంవల్ల 30వేలమందిమృత్యువాత పడ్డారన్నారు. హైవేలపై ప్రమాదకర ప్రాంతాలను మెరుగుపరిచేందుకు రూ.40వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి గడ్కరీ అన్నారు. తీవ్రంగా ఉన్న డ్రైవర్లకొరతను పరిష్కరించేందుకు డ్రైవర్ల శిక్షణ ఫిట్‌నెస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కేంద్రమంత్రి సిఐఐ ప్రతినిధులను కోరారు. డ్రైవర్లు డ్యూటీలో అలసట, నిద్రలేమితో ఉన్నట్లయితే గుర్తించేందుకు ట్రక్కుల్లో ప్రత్యేక డివైస్‌లను అమర్చాలని నిర్ణయించామన్నారు. చాలా దేశాల్లో డ్రైవర్లు8 గంటలు దాటితే పనిచేయరని, మనవద్ద మాత్రం 15 గంటలు, 18 గంటలు దాటినా నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటారన్నారు. రహదారి భద్రతకోసం ఈ సమస్యలను మనం గుర్తించాలని, 5-11 తరగతుల విద్యార్థులకు రోడ్డుభద్రతకు రాయబారులుగా తీర్చిదిద్దాలని కేంద్రమంత్రి అన్నారు. రోడ్డు రవాణా హైవేల కార్యదర్శి వి.ఉమాశంకర్ మాట్లాడుతూ రహదారి భద్రత కార్యాచరణ ప్రజా ఉద్యమంగా మారాలని అభిప్రాయపడ్డారు.



# ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన 12మంది భారతీయులు మృతి, మరో 16 మంది అదృశ్యం

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన కేరళకు చెందిన బినిల్‌బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తాజా మరణాల నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పనిచేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు. మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయపౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలిఉన్నట్లు తెలిపారు. అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియడం లేదని అన్నారు. వారు తప్పిపోయినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయులను రష్యా ఆర్మీనుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

# మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంటే మీరేంచేస్తున్నట్లు?

## తమిళనాడు గవర్నర్ వైఖరిపై సుప్రీం తీవ్ర స్వరం

**న్యూఢిల్లీ, జనవరి 17:** తమిళనాడు గవర్నర్,సీఎం స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య సుదీర్ఘకాలంగా



నలుగుతున్న వివాదాలను వెంటనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అధికారంలో ఉన్న డిఎంకెకు గవర్నర్ ఆర్ ఎన్‌రవి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్న చందంగా వివాదాలు పెరిగాయి. జస్టిస్ ఎస్బీ పార్థీవాలా అధ్యక్షతన ఉన్న బెంచ్ పిటిషన్లను విచారణకు స్వీకరించి అనేక పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని, అలాగే వైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన బిల్లులు వెంటనే క్లియర్‌చేయాలని, వచ్చే వాయిదా తేదీనాటికి పరిష్కారం అయితే మంచిదేనని లేనిపక్షంలో మేమే పరిష్కరిస్తామని హెచ్చరించారు. యూనివర్సిటీలకు గౌరవ కులపతి హోదాలో ఉపకులపతులను తానే నియమించాలన్న పట్టుదలతో గవర్నర్ ఉన్నారు. తమిళనాడుప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఈ వర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాల్లో గవర్నర్‌కే తుది అధికారాలుంటాయని ఆర్‌ఎన్ రవి స్పష్టం చేస్తూ వీరి నియామకాలకోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసారు. మద్రాస్ యూనివర్సిటీ, భారతిహార్ యూనివర్సిటీ, తమిళనాడు టీచర్ ట్రైనింగ్ యూనివర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలకోసం ఒక కమిటీని ప్రకటించారు. అయితే ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం దీనిపై గత ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రప్రభుత్వం ఈచర్య అక్రమమని కమిటీని మళ్లీ నియమించింది. యుజిసి సభ్యులను తొలగించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోనడిచే యుజిసి సభ్యులను మినహాయించి కమిటీని ఏర్పాటు చేసింది. అయితే గవర్నర్ తర్వాత తాను నియమించిన సెర్చికమిటీలను ఉపసంహరించారు. అంతకుముందు డిఎంకె సుప్రీంకోర్టును ఆశ్రయించి గవర్నర్ అన్ని బిల్లులను క్లియర్ చేసేటట్లు ఆదేశాలు ఇవ్వాలని కోరింది. వాటిలో రెండు గతంలో ఎఐఎడిఎంకె ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులు కూడా ఉన్నాయని తెలిపింది. బిజెపి నియమించిన ఆర్‌ఎన్‌రవి కావాలనే ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని, ఎన్నికయిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకనచేసేందుకు గవర్నర్లను బిజెపి పాచికలుగా వాడుకుంటున్నదని ఆరోపించింది. గతంలో నవంబరు 2023లో కోర్టు ఈ ఆరోపణలను తీవ్రంగాపరిగణించింది. 2020 నుంచి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, మూడేళ్లుగా మీరేంచేస్తున్నట్లు అని ప్రశ్నించింది. పదిబిల్లులను ఆర్‌ఎన్‌రవి వెనక్కిపంపించారని, అవే బిల్లులపై ఇపుడు విచారణజరుగుతోందని ఈ తరహా బిల్లులే ఇపుడు పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో కూడా పెండింగ్‌లో ఉన్నాయని అవికూడా విచారణకు వచ్చాయని గుర్తుచేసారు. అసెంబ్లీకి పంపించకుండా గవర్నర్ ఏ బిల్లును అయినా తన సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచవచ్చా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 200వ అధికరణం ప్రకారంమూడు ఆప్షన్లు ఉంటాయని, గవర్నర్‌కు వచ్చిన బిల్లులు క్లియర్‌చేయడం, లేదా పక్కనపెట్టడం, లేదంటే రాష్ట్రపతికి పంపించడం మూడు అంశాలు కీలకంగా ఉంటాయన్నారు. గవర్నర్ తరపున హాజరయిన సొలిసిటర్‌జనరల్ తుషార్‌రవి మాట్లాడుతూ గవర్నర్ అంటే టెక్నికల్ సూపర్‌వైజర్‌కాదని బిల్లులు పాస్ చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.



# ఆగిఉన్న బస్సును ఢీకొన్న మినీ వ్యాన్ 9మంది దుర్మరణం

**ముంబయి, జనవరి 17:** ఆగి ఉన్న బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఆ వాహనంలోని 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం పదిగంటల సమయంలో పూణె, నాసిక్ హైవేపై నారాయణగావ్ వైపు వెళుతున్న మినీ వ్యాన్‌ను టెంపో ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్ అదుపు తప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఖాళీ బస్సును అది బలంగా ఢీకొట్టింది. కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మినీ వ్యాన్‌లో ప్రయాణించిన 9 మంది ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలిపారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# హెచ్‌వన్‌బి ఉద్యోగుల వేతనాలు భారీగా పెంచాలి

## సెనేటర్ బెర్నీ శాండర్స్ ప్రతిపాదన

**వాషింగ్టన్, జనవరి 17:** మంచి వేతనాలు అందుకునే అమెరికన్ ఉద్యోగులను తొలగించేందుకే హెచ్‌వన్‌బి ఉపయోగపడుతోందని అమెరికన్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఆరోపించారు. వారి స్థానంలో తక్కువ వేతనాలకే వచ్చే విదేశీ కార్మికులను అధిక సంఖ్యలో కంపెనీలు నియమించుకుంటున్నాయని తెలిపారు. హెచ్‌వన్‌బి వీసాలకు అవకాశం కల్పిస్తున్న లాకెన్ రిలే చట్టాన్ని సవరించాలని కోరుతూ చట్టసభలో ఒక ప్రతిపాదనను శాండర్స్ ప్రవేశపెట్టారు. హెచ్‌వన్‌బి వీసాల కోసం కంపెనీలు చెల్లించాల్సిన రుసుములను రెట్టింపు చేయాలన్నారు. తద్వారా లభించే ఆదాయంతో 20 వేలమంది అమెరికన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వవచ్చని తెలిపారు. హెచ్‌వన్‌బి కార్మికులకు కంపెనీలు చెల్లించే వేతనాలను కూడా భారీగా పెంచాలని డిమాండ్ చేసారు. తక్కువ వేతనాలకు వచ్చే విదేశీ కార్మికులను నియమించుకోవడం ద్వారా కార్పొరేట్ సంస్థలు భారీ మొత్తంలో డబ్బును మిగుల్చుకుంటున్నాయని విమర్శించారు. హెచ్‌వన్‌బి వీసాలను సమర్థిస్తున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారతీయ అమెరికన్ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలపైనా శాండర్స్ తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు.



06ATP27_06ATP27.qxd 17-01-2025 PM 11:12 Page 1



# సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

అగళి, జనవరి 17 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఏఓ

మండల పరిధిలోని అగళి, ఆర్.జి.హళ్లి, బ్యాడిగెర, హెచ్‌డి హళ్లి గ్రామాల్లో సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సిబ్బందికి సైతం దీనిపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అమలు పర్చబడిన పథకాలు, రైతులకు లబ్ధి చేకూరిన విషయాలపై సమాచారం కోరే విధానం, చట్టం తెలియపర్చిన కాల పరిమితిలోపు సదరు అర్జీకి సంబంధిత సమాచారం తెలియజేయడం వంటి విషయాలపైన కూలంకుశంగా వివరించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి సంబంధిత మొదటి అప్పిలేట్ అధికారి, రెండవ అప్పిలేట్ అధికారి విధుల గురించి తెలియజేయడమైందని ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ఏఓ జరిపించడం జరిగింది.

## ఎన్టీఆర్ వర్ధంతిలో పాల్గొనండి

అగళి, జనవరి 17 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాలను మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు జడిపటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. జనవరి 18న శనివారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

## గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి

బత్తలపల్లి, జనవరి 17 ప్రభాతవార్త



మహిళ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ దారపనేని రాధమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన దారపనేని రాజప్ప ఓబులమ్మ దంపతుల కుమార్తె దారపనేని రాధమ్మ ప్రకృతి వ్యవసాయంలో డివిజనల్ ఇన్చార్జిగా పనిచేస్తూ భోగి పండుగ రోజున ధర్మవరం నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా నాగలూరు సమీపాన ద్విచక్ర వాహనం నుండి కిందికి పడి తీవ్రంగా గాయపడింది. గాయపడిన మహిళను వెంటనే ఆర్డిటి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రకృతి వ్యవసాయంనకు సంబంధించిన అధికారులు చైతన్య, రవీంద్ర, భానుమతి, వైసిపి జిల్లా కార్యదర్శి కోటి సురేష్, వైసిపి నాయకులు పాల్యం అప్పస్వామి, టీడీపీ నాయకులు నెట్టెం అశోక్ తదితరులు మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎన్టీఆర్ వర్ధంతి వేడుకను జయప్రదం చేయండి

### టిడిపి మండల కన్వీనర్ గణేష్

అమరాపురం జనవరి 17 ప్రభాతవార్త



టిడిపి మండల కన్వీనర్ గణేష్

టిడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకను నేడు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నామని టిడిపి మండల కన్వీనర్ గణేష్ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు జయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తామని తెలిపారు. అదేవిధంగా గొల్ల మారనపల్లిలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు .కావున అమరాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు.

## ఒణికె ఓబవ్వ జయంతిని జయప్రదం చేయండి

### - మాల సంఘం నాయకులు

గుడిబండ జనవరి 17 ప్రభాతవార్త:



సమావేశం నిర్వహిస్తున్న మాల సంఘం నాయకులు

మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయితీ కేంద్రంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఒణికె ఓబవ్వ జయంతిని మాల కులస్తులు జయప్రదం చేయాలని మాల సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన ఒణికె ఓబవ్వ జయంతిని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల కార్పోరేషన్ ఛైర్మన్ విజయకుమార్, డైరెక్టర్ కమలమ్మ, ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, నరసేగౌడ్ పాల్గొంటున్నారని కావున మడకశిర నియోజకవర్గంలోని మాలలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సోమకుమార్, మూర్తి, కాచికుంటవెంకటేష్, బసవరాజు, సర్పంచ్ లక్ష్మీనారాయణ, జయరామప్ప, లక్ష్మణ్ తదితర మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి

గుడిబండ జనవరి 17 ప్రభాతవార్త:



మద్దనకుంటప్ప

మండల కేంద్రంలో నేడు శనివారం నిర్వహించే ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని నిర్వహిస్తున్నామని కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి సర్పంచ్ గోనుగుంట్ల భూషణ్ లక్ష రూపాయలు విరాళం

తాడిమర్రి జనవరి 17 (ప్రభాతవార్త)



ఆలయ కమిటీ సభ్యులకు లక్ష రూపాయల నగదును అందజేస్తున్న గోనుగుంట్ల భూషణ్ కుటుంబ సభ్యులు

మండల పరిధిలోని నిడిగిల్లు గ్రామంలో వెలసిన పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు నిడిగిల్లు సర్పంచ్ గోనుగుంట్ల సర్పంచ్ లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. శుక్రవారం సర్పంచ్ గోనుగుంట్ల భూషణ్ తన తండ్రి గోనుగుంట్ల వెంకట రాముడు చేతుల మీదుగా లక్ష రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోనుగుంట్ల భూషణ్ మాట్లాడుతూ గ్రామంలో దేవాలయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని అందులో భాగంగానే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ కోసం తమ వంతుగా లక్ష రూపాయలు అందజేయడం జరిగిందని అన్నారు.

## ఇస్తమా ఏర్పాట్లు పరిశీలించిన డి.ఎస్.పి శ్రీనివాసులు సీఐ శ్యామ్ రావు

తాడిమర్రి జనవరి 17 ప్రభాత వార్త



ముస్లిం మత పెద్దలతో చర్చిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు సిఐ శ్యామ్ రావు ఎస్సై కృష్ణవేణి

మండల కేంద్రంలో జనవరి 19,20,వ తేదీన ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్న కదిరి ధర్మవరం జోన్ ఇస్తమా కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండే గాక రాష్ట్రంలోని ఇతరప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు హాజరుకానున్నారు. అందుకు తగ్గట్టుగా స్థానిక ముస్లిం సోదరులు గత నెల రోజుల నుండి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. శుక్రవారం డి.ఎస్.పి శ్రీనివాసులు, సిఐ శ్యామ్ రావు ఎస్సై కృష్ణవేణి ఇస్తమా నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతామని అన్నారు.

## అటవీ శాఖ అధికారి అవినీతిపై మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామికు వినతి ..!

మడకశిర టౌన్,జనవరి 17 ప్రభాత వార్త



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి వినతి పత్రాన్ని అందజేస్తున్న కట్టెల వ్యాపారులు

అటవి శాఖ అధికారి కుళ్లాయప్ప డబ్బులు కట్టించుకొని రసీదు ఇవ్వకుండా మరల వచ్చి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరిస్తున్నారని శుక్రవారం అనంత నారాయణ కట్టెల మిల్లు యజమాని నుంచి కొనుక్కొని కట్టెల మిల్లును నడుపుతున్నమని ప్రతిసారి వచ్చి అటవిశాఖ అధికారి కుల్లాయప్ప డబ్బులు ఇవ్వలని ఇవ్వకపోతే మీపైన అక్రమకేసులు బనాయిస్తానని బెదిరిస్తున్నారని, కట్టెలవ్యాపారులు వీరభద్రప్ప, రంగస్వామిలు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామికి వినతి పత్రాన్ని అందజేశారు, 2024 అక్టోబర్‌నుండి దాదాపు లక్షరూపాయలు పైగా డబ్బులు అటవీ శాఖ అధికారి కుల్లాయప్పకు కట్టామని కానీ ఆ అధికారి రసీదు ఇవ్వలేదని వినతిపత్రంలో వివరాలతో ఫిర్యాదు చేశారు, అటవీ శాఖ అధికారి చేస్తున్న వసూళ్లను, ఇబ్బందులను మాజీ మ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికు వివరించారు, దీంతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జిల్లా అటవీ శాఖ అధికారి డిఎఫ్ఓ తో చారవాణి ద్వారా మాట్లాడారు , అటవీ శాఖ అధికారి కుళ్లాయప్ప పై ఇచ్చిన ఫిర్యాదు వివరాలను జిల్లా అధికారికు వివరిస్తూ అటవీశాఖ అధికారి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని తెలియజేసినట్లు సమాచారం.

## నేడు వలసలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

అమరాపురం జనవరి 17 ప్రభాతవార్త



ఎంపీటీసీ శ్వేత నగేష్

మండల పరిధిలో వలస గ్రామ పంచాయతీ వలస, విరుపసముద్రం, నడలుడం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నటసార్వభౌమ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను శనివారం నిర్వహిస్తున్నట్లు టిడిపి పంచాయతీ కన్వీనర్ ఎంపిటిసి నగేష్ తెలిపారు. టిడిపి మండల మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప మండల టిడిపి కన్వీనర్ గణేష్ లు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావు నతెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దుర్గా భవాని ఆలయంలో విశేష పూజలు

### - ప్రత్యేకాలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త



ప్రత్యేకాలంకరణలో దుర్గా భవాని అమ్మవారి మూలవిరాట్

పట్టణంలోని దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పుష్యమాసం చవితి శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు కొనసాగాయి. తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఒడి బియ్యం, బోనాలు సమర్పించి కుంకుమార్చన చేసి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాన్నం భక్తులకు అన్నదాన సేవ కొనసాగింది. రాత్రి భజన, అల్పాహారం కార్యక్రమాలు కొనసాగాయి.

## ఉరవకొండ, ఆమిద్యాల, మోపిడి గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు


ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంతోపాటు మండల పరిధిలోని ఆమిద్యాల, మోపిడి గ్రామాల్లో ఈనెల 21వ తేదీ నుండి 30 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు జరుగుతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరవకొండ పట్టణంలోని సచివాలయం-1లో ఈనెల 21 నుండి 24 వరకు, తిరిగి 27 నుండి 30 వరకు, మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామ సచివాలయంలో-2లో ఈనెల 21 నుండి 24వ వరకు, మోపిడి గ్రామ సచివాలయంలో 27 నుండి 30 వరకు క్యాంపులు జరుగుతాయని ఎంపీడీఓ వివరించారు.

# రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా వ్యాసాపురం గ్రామం ఎంపిక

- ఈనెల 20వ తేదీ నుండి గ్రామంలో మొదలు కానున్న సర్వే - నేటి మధ్యాన్నం 3 గంటలకు రీసర్వేపై గ్రామంలో గ్రామసభ
- వ్యాసాపురం గ్రామం మొత్తం విస్తీర్ణం 2,618.85 ఎకరాలు - గ్రామంలో పట్టాదారుల సంఖ్య 468, సర్వే నంబర్లు 144





విలేఖరులతో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా,వ్యాసాపురం గ్రామంలోని భూముల వివరాలు తెలిపే మ్యాప్

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

ఉరవకొండ మండలంలో భూముల రీసర్వే కోసం పైలట్ ప్రాజెక్టుగా వ్యాసాపురం గ్రామం ఎంపికైంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2023-24 మధ్య కాలంలో చేపట్టిన భూముల రీసర్వేను రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. గతప్రభుత్వ హయాంలో మండలంలోని మోపిడి, ఇంద్రావతి, కోనాపురం, వెలిగొండ, రేణిమాకుల పల్లి గ్రామాల్లో రీ సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. రెండో విడతలో భాగంగా ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. రీసర్వే ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుండగా ఈనెల 18వ తేదీన (నేడు) రీసర్వేపై పట్టాదారులకు అవగాహన కల్పించడానికిగాను అధికారులు గ్రామసభనుఏర్పాటు చేశారు. పైలట్‌ప్రాజెక్టుగా ఎంపికైన వ్యాసాపురం గ్రామం లో 144 సర్వే నంబర్లలో మొత్తం 2,618.85 ఎకరాల భూమి ఉండగా 468 మంది పట్టాదారులు ఉన్నారు. ఈ భూమినంతటిని రీసర్వేలో భాగంగా జీపీఎస్ సిస్టం ద్వారా అక్షాంశాలు, రేఖాంశాలు ఆధారంగా లోకేషన్ గుర్తించి పక్కాగా కొలతలు వేయనున్నారు.

**రీసర్వే ద్వారా స్వచ్ఛమైన భూమి రికార్డులు తయారవుతాయి :** భూముల రీసర్వే ద్వారా గ్రామాలకు సంబంధించి స్వచ్ఛమైన భూమి రికార్డులు తయారవుతాయని మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా తెలిపారు. శుక్రవారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. 1910 నుండి 1925 మధ్య కాలంలో బ్రిటీష్ పాలకులు భూమి శిస్థు వసూళు చేయడం కోసం సర్వే చేసి భూమి స్వభావం, దిగుబడిని బట్టి సెటిల్‌మెంట్ చేశారన్నారు. ఇప్పుడు సరిగ్గా 100 సంవత్సరాల తరువాత జరుగుతున్న రీసర్వేలో సీఓఆర్ఎస్ టెక్నాలజీ ఆధారంగా రీసర్వే చేసి అలవెన్స్ లేకుండా జీపీఎస్ సిస్టం ద్వారా అంక్షాంశాలు, రేఖాంశాలు ఆధారంగా లోకేషన్లు గుర్తించి సర్వేను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇది వరకు ఉన్న సర్వే నంబర్ల స్థానంలో ఇకపై ఎల్‌పీఎం (ల్యాండ్ పార్శిల్ మ్యాప్) ఉంటుందన్నారు. ఇప్పటివరకు ఉన్న రికార్డుల ఆధారంగా క్షేత్రస్థాయిలో భూమి ఎంత ఉన్నా రికార్డుల్లో ఉన్న భూమి లెక్కల ఆధారంగా కొనగోళ్లు, అమ్మకాలు జరుగుతూ వచ్చాయన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైనపుడు భూమి కొలతలు వేస్తే వ్యత్యాసాలు వస్తున్నాయన్నారు. రీసర్వే ద్వారా పక్కాగా భూములను కొలవడం జరుగుతుందని తద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి, రికార్డుల్లో భూమికి ఎలాంటి వ్యత్యాసం ఉండదన్నారు. ఇకపై ఎఫ్ఎంబీ ఉండదని, ఎల్‌పీఎం నంబర్ వస్తుందని సర్వే నంబర్ల సబ్ డివిజన్లు కూడా ఉండదన్నారు. పాత రికార్డులు, కొత్త రికార్డులు సరిచూసి సరికొత్త రికార్డులు తయారవుతాయన్నారు. దీని ద్వారా భూముల అక్రమాలకు స్వస్తి పలకడం జరుగుతుందని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన వ్యాసాపురం గ్రామంలో రీసర్వే పూర్తి చేయడానికి ప్రభుత్వం 4 నెలల గడువు విధించిందన్నారు. రీసర్వే కోసం పట్టాదారులతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, చుట్టు ప్రక్కల గ్రామాల్లో కూడా టాం టాం వేయించామన్నారు. రీసర్వే పట్టాదారుల సమక్షంలో జరుగుతుందని, ఏదైనా అంశంపై జారీ చేసే నోటీసులు సైతం పక్కాగా వాట్సాప్ ద్వారా పట్టాదారులకు చేరేలా చర్యలు తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన వ్యాసాపురంలో రీసర్వే పూర్తి అయిన తరువాత మిగిలిన గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు రీసర్వే కొనసాగుతుందని గ్రామంలో జరిగే రీసర్వేకు అందరూ సహకరించాలని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా కోరారు.

## 30న ఉరవకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### - మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీన గురువారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు ఎం.నరసింహులు అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులతోపాటు అన్ని శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు తమ శాఖలకు చెందిన ప్రగతి నివేదికతో తప్పక హాజరుకావాలన్నారు. సమావేశంలో రెవెన్యూ పౌర సరఫరాలు, తాగునీరు, ప్రాథమిక విద్య, విద్యుత్, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, సూక్ష్మ నీటి పారుదల, రవాణా, స్త్రీ శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, గృహనిర్మాణం, ఉద్యాన, పశు సంవర్ధక, చిన్ననీటి పారుదల, వెలుగు, రోడ్లు భవనాలు, వాటర్ షెడ్స్, ఎక్సైజ్ శాఖల గూర్చి చర్చించడం జరుగుతుందని ఎంపీడీఓ వివరించారు.

## కొత్తపాళ్యం శ్రీవేంకటేశ్వరస్వామికి గోవిందరాజు తరుణ్‌రాజు ప్రత్యేకపూజలు

మడకశిర జనవరి 17 ప్రభాతవార్త;



హుండిల సొమ్మును లెక్కిస్తున్న దృశ్యం



శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు చేయిస్తున్న గోవిందరాజు తరుణ్‌రాజు

మడకశిర నియోజకవర్గం రోళ్ల మండలపరిధిలోని కొత్తపాళ్యంలోని శ్రీదేవి శ్రీగోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజు అతని కుమారుడు తరుణ్‌రాజు శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామి వారి హుండీలను లెక్కించారు. గోవిందరాజు మాట్లాడుతూ హుండీలను ప్రతి మూడు నెలలకొకసారి లెక్కిస్తామని ఈసారి ఆదాయం గత సంవత్సరం జనవరి మాసం ఆదాయం కంటే ఈ సారి ఆదాయం పెరిగిందని అన్నారు. ఈసారి శ్రీవారి ఆదాయం రూపాయలు 148000లు అని తెలిపారు. ఈసంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున గత సంవత్సరం కంటే భక్తుల సంఖ్య మరింత పెరిగిందని వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు విధంగా ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు వెంకటరామానుజాచార్యులు, ప్రకాష్, శీనప్ప, హనుమంతరాయప్ప తదితర భక్తాదులు పాల్గొన్నారు.

## రోడ్లు భవనాల శాఖ డిఈగా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ

మడకశిర జనవరి 17 ప్రభాతవార్త;

మడకశిరలో రోడ్లు మరియు భవనాలశాఖ భవనంలో డిఈగా లక్ష్మీనారాయణ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. రోడ్లు భవనాల విశ్రాంతి భవనం నందు డిఈగా బాధ్యతలను తీసుకొన్న అనంతరం డిఈ లక్ష్మీనారాయణను క్లాస్ వన్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ ఉమాశంకర్, తెలుగుయువతనాయకుడు తిమ్మరాజు, కాపు రామాంజినేయులు, ఉమేష్, సోము, రవి, బాలాజి పాల్గొన్నారు.



డి.ఈ లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న గుండుమల జయప్ప

## తొలగింపులకు గురైన ఏఓలకు న్యాయం చేయాలి-సిఐటియు డిమాండ్

పుట్టపర్తి టౌన్ జనవరి 17 ప్రభాతవార్త



డి ఆర్ డి ఏ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

జిల్లాలో తొల గించిన ఏవోలకు న్యాయం చేయా లని బకాయి వేతనాలను వెంట నే చెల్లించాలని ఐకెపి యానిమే టర్స్ యూనియ న్ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం డి ఆర్ డి ఏ వెలుగు కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఒత్తిడి మేరకు ఎన్నో ఏళ్లగా పనిచేస్తున్న వీఏఓ లను తొలగించి కొత్తవారిని తీసుకోవడం అన్యాయమన్నారు. పెండింగ్ బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. హైకోర్టును బాధితులు ఆశ్రయించిగా పాత వివోఏ ల విధులకు ఆటంకం కలిగించరాదని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అధికారులు ఖాతరు చేయడం లేదన్నారు. కొత్తగా నియమితులైన వారికి అధికారులు సహకరిస్తున్నారు. తొలగించిన వివో ఏ లతో స్వయం సహాయక సంఘాలు పుస్తకాలు రాయించుకుంటే ఆయా సంఘాలకు ప్రభుత్వం పథకాలు అందమని అధికారులే ఆయా సంఘాల మహిళ ప్రతినిధులకు చెబుతున్నారన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా తొలగించిన వీఏఓ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను గౌరవించాలని కోరారు. అనంతరం డిఆర్‌డిఏపిడి నరసయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకుడు బ్యాళ్ళ అంజి, యానిమేటర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ రంగా నాయక్, కోకన్వీనర్ వెంకటరాముడు, కమిటీ సభ్యులు అశ్విని, సుజాత, మాధవి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు

గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త



శ్రీకృష్ణదేవరాయలకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శుక్రవారం రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో విజయనగర సామ్రాజ్యం చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయ లు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, స్వర్ణాంబ, కుళ్లాయిబాబు, రామ్మోహన్, ఫకృద్దీన్, వెంకటేష్, పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి

గుంతకల్లు, జనవరి 17 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిసి నారాయణరెడ్డి

స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ మాజీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు టిసి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూల్ జిల్లా కోవెలకుంట్ల మండలం రూపనగుడి గ్రామంలో 1806 నవంబర్ 24న మల్లారెడ్డి, సీతమ్మ దంపతులకు నరసింహారెడ్డి జన్మించారన్నా రు. బ్రిటీష్ వారు రైతులపై వేస్తున్న భూమి శిస్తు, అధిక పన్నులకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. బ్రిటీష్ వారిని ఎదిరించి దేశానికి స్వాతంత్ర స్ఫూర్తిని నింపిన మహావీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతిని అధికారికంగా ప్రకటించాలని ఆయన కోరారు.

09ATP27_09ATP27.qxd 17-01-2025 PM 10:48 Page 1



## ఘనంగా జ్యోతుల మహోత్సవం

హిందూపురం టౌన్ జనవరి 17 ప్రభాతవార్త


జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని చౌడేశ్వరి కాలనీలో శుక్రవారం పంచమి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో శ్రీ చౌడేశ్వరి దేవి మూలవిరాట్ అమ్మ వారికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆశేషభక్తులనడుమ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా పంచమి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఈ పంచమి జ్యోతుల మహోత్సవ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం తిలకించి భక్తిని చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాజు, కౌన్సిలర్ రామచంద్ర, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జేపీసీ నేతలు


క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కంబదూరు, జనవరి 17 ,ప్రభాతవార్త

తెలుగు జాతీయ దినపత్రిక వార్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎస్సీ ఎస్టీ జేపీసీ ప్రజాసంఘాల నేతలు కంబదూరు మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తా దినపత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కథనాలు రాస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా వాస్తు వాస్తవాలను వెలుగులోకి తెస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వార్త జాతీయ దినపత్రిక మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేపీసీ మండల అధ్యక్షుడు డాబా రమేష్, ఉపాధ్యక్షుడు గోపాల్, గౌరవ అధ్యక్షులు తిమ్మాపురం శివన్న, ప్రధాన కార్యదర్శి నరసింహులు, బాలు, లక్ష్మీదేవి, తిమ్మాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, మారుతి, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలకు భారీగా తరలి రండి

### కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు


తెదేపా కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం, జనవరి 17 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు రేపు 18012025 తేదీన ఉదయం 8:00 గంటలకు కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణం ప్రజా వేదిక కార్యాలయం వద్ద మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని టీడీపీ మండల కన్వీనర్ శ్రీరాములు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కావున బ్రహ్మసముద్రం మండలం, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు కార్యక్రమానికి భారీగా. హాజరై వర్ధంతి. కార్య క్రమం విజయవంతం చేయాలని కోరారు.

## హాలుకూరులో 10 లక్షలతో సిసి రోడ్డు ఏర్పాటు

అమరాపురం జనవరి 17 ప్రభాతవార్త


సిసిరోడ్ల నిర్మాణం దృశ్యం

మండల పరిధి లో హాలుకూరు గ్రామంలోని బీసీ కాలనీ వద్ద మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిల సహకారంతో 10 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయ కుమార్, హాలుకూరు పంచాయతీ కన్వీనర్ చన్న బసప్ప, మాజీ సర్పంచ్ ప్రకాష్, టిడిపినాయకులు హాలుకూరునాగరాజు, నాగభూషణ్, శ్రీనివాస్, హిమంత్‌రాజ్, శివరామప్ప, ప్రభాకర్‌తదితరనాయకులు పాల్గొన్నారు.

## వాహన చోదకులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలి-ఎస్సై ఇషాక్ భాష

అమరాపురం జనవరి 17 ప్రభాతవార్త


వాహనాల తనిఖీ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు శుక్రవారం ఎస్సై ఇషాక్ బాష ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో ఎస్ ఐ లురామాంజనేయులు, రమణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు అవగాహన కల్పించారు. వాహనచోదకులు రోడ్డునిబంధనలను పాటించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనంలో ప్రయాణించే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం శ్రేయస్కారమన్నారు. అదేవిధంగా వాహనాల రికార్డులను తనిఖీ చేశారు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శ్రీరంగప్ప రమేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పియల్‌డి బ్యాంకు డైరెక్టర్ల నామినేషన్ల పర్వం

పావగడ, జనవరి 17 ప్రభాతవార్త

పావగడతాలూకాలో పియల్‌డిబ్యాంకు డైరెక్టర్ల స్థానాలఎన్నికల నామినేషన్ల పర్వం శుక్రవారం ముగిశాయి. ఈ బ్యాంకులో 14 మంది డైరెక్టర్ల స్థానాలకు 48 మంది నామినేషన్లు దాఖలు చేశారు. కసబాహోబిళి నుంచి 11మంది, వైయన్ హోసకోటె హోబిళి నుంచి 9మంది, నాగలమడక హోబిళి నుంచి 9, నిడిగల్ హోబిళి నుంచి 12 మంది నామినేషన్లు దాఖలు చేశారు. రుణాలు తీసుకోని విభాగం నుంచి 7 మంది నామినేషన్లు దాఖలు చేశారు.


పియల్‌డి బ్యాంకు డైరెక్టర్ స్థానానికి నామినేషన్ వేస్తున్న దృశ్యం

## గ్రామంలో పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు చేపట్టండి

### - ఈఓఆర్డీను కోరిన మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప


ఈఓఆర్డీ ఎం.సతీష్‌కుమార్‌తో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగునకు సత్వరం చర్యలు చేపట్టాలని ఈఓఆర్డీ ఎం.సతీష్‌కుమార్‌ను లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప కోరారు. గ్రామంలో గత కొన్ని నెలలుగా పారిశుద్ధ్య పనులు జరుగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా పంచాయతీ అధికారికు ఆయన ఫోన్ ద్వారా తెలియజేసిన క్రమంలో డీపీఓ ఆదేశాల మేరకు, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్ సూచనలతో ఈఓఆర్డీ శుక్రవారం గ్రామాన్ని సందర్శించి సచివాలయంలో పారిశుద్ధ్యంపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ ఎం.సతీష్‌కుమార్‌కు బోదపాటి గోవిందప్ప పలు సమస్యలను వివరించగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగనకు చర్యలు చేపట్టి దోమల వ్యాప్తిని అరికట్టడానికి ఫాగింగ్ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ డివిజన్ అధికారి కోదండరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశీర్‌బాబు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మల్లేశ్వరస్వామి ఆలయంలో శివదీక్ష మాలధారణ

### - మల్లేశ్వరస్వామికు ప్రత్యేక అభిషేకాలు, పూజలు

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త


ప్రత్యేకాలంకరణలో మల్లేశ్వరస్వామి మూలవిరాట్

పట్టణంలోని పురాతన మలేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పుష్యమాసం చవితి శుక్రవారం శివదీక్ష మాలధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం మల్లేశ్వరస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజావిష్కరణ, మాలధారణ కార్యక్రమాలు కొనసాగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన పదుల సంఖ్యలో భక్తులు శివమాల ధరించి మండల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేశ్వరస్వామి ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ అర్ధమండల దీక్ష ఫిబ్రవరి 6 నుండి ప్రారంభమవుతుందన్నారు. 12వ తేదీన శివదీక్షాపరుల గ్రామోత్సవం, మహా శివరాత్రి రోజు 26న దీక్ష విరమణ జరుగుతుందన్నారు. దీక్షాపరులకు ఫిబ్రవరి 25 వరకు ప్రతిరోజూ మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వివరించారు.


స్వామివార్ల చిత్రపటాలతో మాలదారుల ప్రదర్శన దృశ్యం

## మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు సత్కారం

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త


విద్యార్థినులను సత్కరిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ ట్రిపుల్ ఇఇఇ విభాగాధిపతి వై.సురేష్‌బాబు

డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన విద్యార్థినులు బి.ఉషశ్రీ, సి.యశోద, సి.అనురాధను చిన్నముష్టూరు గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ట్రిపుల్ ఇఇఇ విభాగాధిపతి వై.సురేష్‌బాబు అభినందించారు. శుక్రవారం స్థానిక కళాశాలలో బి.ఉషశ్రీ, సి.యశోదను ఆయన షాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వై.సురేష్‌బాబు మాట్లాడుతూ నెల్లూరులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలోచదువుతున్న బి.ఉషశ్రీ,సి.అనునాధ,కడపలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న సి.యశోద 900 మార్కులకుగాను వరుసగా 864, 849, 855 మార్కులు సాధించారన్నారు. మట్టిలో మాణిక్యాలుగా నిలిచిన ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

## గుత్తిలో రైల్వే కార్మికుల ధర్నా


కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త

గుత్తిలోని రైల్వే పిడబ్ల్యుఐ కార్యాలయం ఎదుట శుక్రవారం దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఓపెన్‌లైన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కార్మికులు తమ కనీస సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖాళీలను భర్తీ చేయాలని, షిప్టులను రెండు విడతలుగా అమలు చేయాలని, కీ మెన్ల పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధీర్, శేఖర్‌బాబు, నారాయణ, గోపాల్, రామకృష్ణ, భరత్, పాల్గొన్నారు.

## తెలంగాణ మాజీ మంత్రిని కలిసిన గుత్తి మాలదారణ భక్తులు

గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ హరీష్‌రావును గుత్తికి చెందిన శ్రీఅయ్యప్పస్వామి మాలదారణ భక్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. శబరిమల యాత్రలో భాగంగా మాలదారణ భక్తులు గురుప్రసాద్ యాదవ్, కిషోర్, సుబ్రమణ్యం, తదితరులు ఆయనను కలిశారు. తదుపరి స్వామివారి దర్శనం చేసుకున్నారు.


తెలంగాణ మాజీ మంత్రిని కలిసిన దృశ్యం

## ఐక్య ఉద్యమాల ద్వారానే హక్కుల పరిరక్షణ

### - దళిత హక్కుల ఉద్యమం జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.మల్లికార్జున

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త


జె.మల్లికార్జున

దళితులంతా ఐకమత్యంగా ఉద్యమాలను నిర్వహించడం ద్వారానే హక్కులను పరిరక్షించుకొనగులుగుతారని దళిత హక్కుల ఉద్యమం జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.మల్లికార్జున అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో ని సీపీఐ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపర్చిన చట్టాలను ఉల్లంఘిస్తూ దళితుల హక్కులను కాలరాస్తున్నాయని వాపోయారు. దేశంలో దళితులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలపై ఈనెల 5,6,7 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం 2వ మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఇదివరకు కొంత మేర ప్రభుత్వరంగ సంస్థల ద్వారా దళితులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేవని అయితే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేటీకరణ, సరళీకరణ ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేయడం కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా దళితుల అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉపాధి, ఉద్యోగాల్లో దళితులకు వాటా దక్కడం లేదని వాపోయారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, బడుగు బలహీనవర్గాల మహిళలు, మైనార్టీలు, మేధావులపై దాడులు, హత్యలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని చట్టాలను ఉల్లంఘిస్తూ వాటిని మార్చాలని ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. దళితులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, కుల వివక్షణ నిర్మూలనకై దేశ వ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేసి దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులను పక్కదారి పట్టించకుండా వారి కోసమే ఖర్చు పెట్టాలని ఈ సందర్భంగా జె.మల్లికార్జున కోరారు.

## కిడ్నీ, లివర్ ఇన్ఫెక్షన్‌తో చావు బతుకుల మధ్య బాలిక

### -సాయం కోసం ఎదురుచూస్తున్న పేద తల్లిదండ్రులు

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త


కర్నూల్‌లోని కిమ్స్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక అశ్విత, అశ్విత (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ పట్టణంలో నివాసం ఉండే నిరుపేద కుటుంబానికి చెందిన 7వ తరగతి చదువుతున్న కె.అశ్విత అనే బాలిక కిడ్నీ, లివర్ ఇన్ఫెక్షన్‌తో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబం కావడంతో బాలిక తల్లిదండ్రులు దాతల సాయం కోరుతున్నారు. బాలిక తండ్రి కె.మల్లికార్జున ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తుండగా తల్లి కె.గంగమ్మ గృహిణి. వారికి ముగ్గురు సంతానంకాగా ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నారు. 3 రోజుల క్రితం కె.అశ్విత జ్వరం, వాంతులతో తీవ్ర అస్వస్థతకు గురికాగా తల్లిదండ్రులు స్థానికంగా వైద్యం చేయించినా ఫలితం లేకపోవడంతో వైద్యుల సూచనల మేరకు కర్నూల్‌లోని కిమ్స్ రెయిన్‌బో ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బాలిక కిడ్నీ, లివర్ ఇన్ఫెక్షన్ అయ్యాయని శరీరంలో చాలా అవయవాలు పనిచేయడంలేదని గుర్తించారు. ఐసీయూలో ఉంచి బాలికకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. అవయవాల పరిస్థితి మెరుగుపడటానికి డయాలసిస్ చేస్తూ మరో 48 గంటలు గడిస్తేగాని ఏమీ చెప్పలేమని వైద్యులు తేల్చారు. కాగా బాలికకు వైద్య చికిత్సలో భాగంగా అందిస్తున్న ఒక్కో ఇంజక్షన్ 20వేల రూపాయలు ధర ఉండగా బాలిక తల్లిదండ్రులు ఉన్నదంతా ధారపోసి వైద్యం కోసం ఇప్పటివరకు 5 లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టారు. ఇకపై చికిత్స చేయించడానికి చేతిలో చిల్లిగవ్వలేక అవస్థలు పడుతున్నారు. దాతలెవరైనా ముందుకొచ్చి ఆర్థిక సాయం అందించాలని వారు వేడుకొంటు న్నారు. చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తమ కుమార్తెకు ప్రాణం పోయాలని కోరుతున్నారు. దాతలెవరైనా సాయం చేయదలుచుకుంటే మొబైల్ నంబర్ 95420 00841కు ఫోన్ పే ద్వారా, 98669 50245కు గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం పంపాలని కోరుతున్నారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని మానవతా దృక్పదంతో ఆలోచించి దాతలు సాయం చేయడంకోసం ముందుకు వస్తారని ఆశిద్దాం.

## మండలంలో కర్ణాటక మద్యం అమ్మకాలు జోరు..పట్టించుకునేవారు లేరు..

అగళి, జనవరి 17 ప్రభాతవార్త

అగళి మండలం పూర్తిగా కర్ణాటక సరిహద్దులోఉండటం మూలంగా కర్ణాటక మద్యం అగళి మండలంలో ఏరులైపారుతోంది. అగళి మండలం ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంతోపాటు సత్యసాయి జిల్లాకేంద్రానికి కూడా ఒక పక్క విసిరేసినట్లు ఉండే మండలం. పూర్తిక కర్ణాటక సరిహద్దు. అగళి మండలం చుట్టూ కిలోమీటర్లు, రెండు కిలోమీటర్లు కర్ణాటక మద్యం షాపులు ఉన్నారు. కార్పేపల్లి, బడవన పల్లి,రొంటువల, వసికెర, మిడిగేసి, బ్యాడిగెర సమీపంలో, తిమ్మసాగర గ్రామాల్లో కర్ణాటక మద్యం షాపులు ఉన్నాయి. అక్కడ నుంచి కర్ణాటక మద్యం అగళి మండలంలోని దాదాపు 45 గ్రామాలకు సరఫరా అవుతోంది. కర్ణాటక మద్యం అమ్మకాల వల్ల లాభం ఎక్కువ వస్తుందన్న ఉద్దేశ్యంతో కర్ణాటక మద్యం తెచ్చి విచ్చల విడిగా మండలంలో అమ్ముతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ల ద్వారా కోట్లలో ఖర్చు పెట్టి మద్యం షాపులను ఇచ్చింది కానీ మద్యం షాపు యజమానులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రమద్యం అమ్మకాలు పూర్తిగా తగ్గాయి, క ఆరణం కిలోమీటరు, రెండు కిలోమీటర్ల దూరంలో కర్ణాటక మద్యం ఉండటంతో వాటిని తెచ్చి మండలంలో విచ్చల విడిగా అమ్ముతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో ఇష్టాను సారంగా కర్ణాటక మద్యం అమ్మకాలు జరుగుతున్నారు. కావున సంబంధిత ఎక్సైజ్ అధికారులు చొరవ తీసుకుని కర్ణాటక మద్యం అమ్మకాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు కుందుర్పిలో ఎన్టీఆర్ వర్దంతి వేడుకలు

### - హాజరు కావాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి

కుందుర్పి, జనవరి 17 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం నియోజకవర్గ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సూచనల మ ఏరకు శనివారం ఉదయం 7:45 గంటలకు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు, కుందుర్పిలోని ఎర్రిస్వామి కట్ట వద్ద నిర్వహిస్తున్నాము. కావున, కుందుర్పి మండలంలోని మొత్తం 36 గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చెయ్యాలని కోరుతున్నానని కుందుర్పి మండల టిడిపిఅధ్యక్షులు జి.ధనుంజయ కోరారు.

## 20వ తేదీ నుండి 31 వరకు పశు ఆరోగ్య శిభిరాలు

### - పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుండి 31వ వరకు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డివిజన్ పరిధిలో 15 మండలాలు ఉండగా ప్రతిరోజూ రెండు గ్రామాల చొప్పున పశు ఆరోగ్య శిబిరాలు (మొత్తం 360 శిబిరాలు) జరుగుతాయన్నారు. 12 రోజులపాటు కొనసాగే శిబిరాల్లో గొర్రెలతోపాటు పెద్ద పశువుల్లో నట్టల నివారణ, గొడ్డు మోతు పశువులకు కూడా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. పశువుల్లో వచ్చే జబ్బులకు పరీక్షలు జరిపి చికిత్సచేసి మందులను అందించడం జరుగుతుందన్నారు. పాడి పశువులు కల్గిన రైతులు పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలని డీడీ డాక్టర్ జి.వెంకటేష్ కోరారు.

## శరీరంపై స్పర్శలేని మచ్చలు కుష్టు వ్యాధి కావచ్చు..!

### - నింబగల్లులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో డాక్టర్ అనికేత్


నింబగల్లు గ్రామంలో నిర్వహించిన కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ దృశ్యం

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

కుష్టు వ్యాధి ఒక బ్యాక్టీరియావల్ల వస్తుందని చర్మంపై పాలిపోయిన, రాగి వర్ణంలో ఉండే స్పర్శలేని మచ్చలు కుష్టు వ్యాధి కావచ్చని పి.కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అనికేత్ అన్నారు. మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో శుక్రవారం కుష్టు వా ్యధిపై ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ అనికేత్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు కుష్టు వ్యాధిగ్రస్థులను గుర్తించే కార్యక్రమం (ఎల్‌సీడీసీ) జరుగుతుందని ప్రజలందరూ సహకరించాలన్నారు. సర్వేలో కుష్టు వ్యాధి కల్గిన వారిని గుర్తించి పీహెచ్‌సీలకు పంపించడం జరుగుతుందని అక్కడ వైద్యులు వ్యాధిని నిర్ధారించిన తరువాత ఉచితంగా మందులను సరఫరా చేస్తామన్నారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, ముఖమంతా నూనె రాసినట్టు, ముక్కు అనిగి, ముఖం, చెవులపై చిన్న చిన్న బుడిపెలు లాంటి నిర్మాణాలు, శరీరంపై మాయని గాయాలు, చెప్పులు సరిగ్గా ధరించకపోవడం, రిస్ట్ డ్రాప్, కను బొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూయలేకపోవడం లాంటి లక్షణాలను కుష్టుగా పరిగణించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి పాపాల వల్ల రావని, వ్యాధి గ్రస్థులను దూరంగా ఉంచడం సరైంది కాదన్నారు. వ్యాధిగ్రస్థులు ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా అందించే మందులను వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ గోవిందు, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఏఎన్ఎం నాగమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఆశ కార్యకర్తలు ఉమాదేవి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జనసైన్యం మధ్య..జనసేన నేత గాజుల రమేష్ జన్మదిన వేడుకలు

గోరంట్ల, జనవరి 17 ప్రభాతవార్త


జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు

గోరంట్ల మండల జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల నాయకులు గాజుల రమేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేంగా తయారు చేయించిన కేక్‌ను మండల నాయకుల ఆధ్వర్యంలో కట్ వేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, గొల్లపల్లి అనిల్‌యాదవ్, గుంటిపల్లి నాగేష్, తిరుపాల్, రమేష్, చౌడేశ్వరికాలనీ శ్రీనివాసులు, శ్రీరాములు, జక్కసముద్రం రామాంజి, నరేష్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల ఆశ్రమం తనిఖీ చేసిన బాలల సంరక్షణ జిల్లా పర్యవేక్షణ కమిటీ

### -బాలల గృహం రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న క్రమంలో తనిఖీ

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోగల మొట్టమొదటి ఆనాథ పిల్లల ఆ శ్రమం, బాలల గృహంను శుక్రవారం బాలల సంరక్షణ జిల్లా పర్యవేక్షణ కమిటీ ప్రతినిధుల బృందం తనిఖీ చేసింది. బాలల గృహం నిర్వాహకులు బాలలన్యాయచట్టం 2015 ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న క్రమంలో జిల్లా పర్యవేక్షణ బృందం కన్వీనర్ ఫరూక్‌భాషా, కో కన్వీనర్ మంజూనాథ్, బృందం సభ్యులు, ఐసీడీఎస్ ఉరవకొండ సీడీపీఓ శ్రీదేవి, సంరక్షణ అధికారి వెంకటేశ్వరి, ఎల్‌సీపీఓ సంధ్యారాణి ఆశ్రమం, బాలల గృహాన్ని తనిఖీ చేసి ఆశ్రమ నిర్వాహకులు, పిల్లలతో మాట్లాడి ఆశ్రమం, బాలల గృహం నిర్వహణ, రికార్డులు తదితరాలను నిశితంగా పరిశీలించారు. బాలల గృహంకు సంబంధించిన పత్రాలను మరింత మెరుగుపర్చుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. ఆశ్రమం, బాలల గృహం రికార్డులు, మౌళిక సదుపాయాలపై సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని బృందం ప్రతినిధులు తెలిపారు.


అనాథ పిల్లల ఆశ్రమంలో బాలికలతో మాట్లాడుతున్న బాలల సంరక్షణ జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులు




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.